

ఆంధ్రప్రభ గ్రేటర్ సమాచారం

కాంగ్రెస్‌పార్టీనే నమ్ముకుని, పార్టీకి నిరంతరం తన సేవలందించిన శేరిలింగంపల్లి నియోజకవర్గం సీనియర్ కాంగ్రెస్ నాయకులు జేరిపేటి జైపాల్‌కు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎంబీసీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా భధ్యతలు స్వీకరించిన సందర్భంగా అయనకు శేరిలింగంపల్లి డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు జాహంగీర్ మర్యదపూర్వకంగా కలసి శూభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 110 డివిజన్ అధ్యక్షులు అలీ బాబా, శేరిలింగంపల్లి నియోజకవర్గం చైర్మన్ ఖాజ అజీమోద్దీన్, అజామ్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభన్యూస్, చందానగర్.

త్వరితగతిన బోనాల ఏర్పాట్లు పూర్తి చెయ్యండి

గోషా మహల్, జూన్ 18 (ప్రభ న్యూస్): ఆషాఢ మాసం పురస్కరించుకొని ఈ నెల 24న చందన్ వాడిలో జరిగే బోనాల పండుగను పురస్కరించుకొని అధికారులు ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చెయ్యాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయ కార్యక్రమ ఇన్‌చార్జి డి.గోపాల్ పేర్కొన్నారు. గురువారంనాడు గోషా మహల్ నియోజక వర్గంలోని గోషా మహల్ డివిజన్ చందన్ వాడిలో ఈ నెల 24న బోనాల పండుగ పురస్కరించుకొని హైదరాబాద్ మహా నగరపాలక సంస్థ జలమండలి అధికారులతో కలసి సందర్శించారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సమావేంశలో ఆయన మాట్లాడుతూ హైదరాబాదజ్ మహా నగర పాలక సంస్థ ఏఈ మహేందర్, డీఈ సుధాకర్‌లు డివిజన్‌లో పరిధిలో చాలా సమస్యలను నిర్లక్ష్యం చేసి సమస్యలను మరింత జఠిలంగా తయారు చేస్తున్నారని ఆరోపించారు. ఈ విషయమై స్థానికశాసన సభ్యుడికి కూడ ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. తమ ప్రాంతంలో జరిగే బోనాల పండుగలో ఎలాంటి నిర్లక్ష్యం వహించిన సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రఘు, శ్రీ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి

జోనల్ కమిషనర్ ఉపేందర్‌రెడ్డి

కుప్పలుగా పేరుకుపోయిన చెత్త ప్రాంతాలను పరిశీలిస్తున్న కమిషనర్

శేరిలింగంపల్లి, జూలై 18 (ప్రభన్యూస్): శేరిలింగంపల్లి జోనల్ పరిదిలోని ఉన్న ప్రతి సర్కిళ్లలో పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక ద్రష్టిసారిస్తున్నట్లు శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ ఉపేందర్‌రెడ్డి తెలిపారు. శేరిలింగంపల్లి జోనల్ పరిదిలోని పలు విభాగాల అధికారులతో కలిసి శేరిలింగంపల్లి పరిదిలోని గోపన్‌పల్లి, కొత్తగూడ, మజీద్‌బండ, కొండాపూర్, హైటెక్ సిటి, గచ్చిబౌలి ప్రాంతాలలో జోనల్ కమిషనర్ పర్యటించి, పారిశుద్ధ్యంతో పాటు రహాదారులను పరిశీలించారు.ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ మాట్లాడుతూ ముఖ్యంగా కూడళ్లలో పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక శ్రద్ద వహించాలని సిబ్బందితో సూచించారు. రహాదారుల పక్కనుమట్టి పేరుకోకుండా ఏప్పటికప్పుడుశుభ్రం చేయాలని సూచించారు. సర్కిళ్ల పరిదిలో డిసి స్థాయి నుమండి క్రింది స్థాయి వరకు పర్యవేక్షక అధికారులు రోజువారి పారిశుద్ధ్య పనులను పరిశీలించాలని, ఎటువంటి లోటు ఉన్న తక్షణమే సవరణ చర్యలు చేపట్టాలని జోనల్ కమిషనర్ ఉపేందర్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్‌తో పాటు శేరిలింగంపల్లి సర్కిల్ ఉపకమిషనర్ రజనీకాంత్, అసిస్టెంట్ మెడికల్ అధికారి డాక్టర్ నాగేశ్, యుబిడి మేనేజర్ విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

నివాళులర్పిస్తున్న ప్రముఖ బిల్డర్లు

నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే గాంధీ

ముప్పా సుబ్బయ్య సేవలు మరువలేనివి

ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

మియాపూర్, జూలై 18 (ప్రభన్యూస్): వెస్ట్ జోన్ బిల్డర్స్ ఆసోసియేషన్ ఫౌండర్, ఆధ్యక్షుడు ముప్పా సుబ్బయ్య బిల్డర్ల సమస్యల పరిష్కరం కోసం నిరంతరం క్రషిచేశారని అయన లేని లోటు తీరలేనదని శేరిలింగంపల్లి ఏమ్మేల్యే అరేకపూడీ గాంధీ తెలిపారు. ముప్పాసుబ్బయ్య దశదిన కార్యక్రమం గురువారం మియాపూర్ నరేన్ గార్డెన్‌లో నిర్వహించారు. కార్యక్రమంకు స్థానిక కార్పోరేటర్ ఉప్పాలపాటి శ్రీకాంత్ తో కలిసి పాల్గొన్న అరేకపూడీ గాంధీ ముప్పా సుబ్బయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వెస్ట్ జోన్ బిల్డర్స్ అసోసియేషన్ ఏర్పాటు చేసి బిల్డర్ల సమస్య పరిష్కరం తో పాటు, సమాజంలో ఏన్నో సేవా కార్యక్రమాలు చేపట్టారని పేర్కొన్నారు. శేరిలింగంపల్లి ప్రాంతంలోని పలు పార్కులను దత్తతతీసుకొని వాటి అభివృద్ధి కోసం క్రషి చేసిన వ్యక్తి అని పేర్కొన్నారు. కార్యక్రమంలో పలువులు బిల్డర్లతో పాటు స్థానికులు సుబ్బయ్యకు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్‌రావు, కెవి ప్రసాద్‌రావు, మెహన్‌రావు, విద్యాసాగర్, చాపరాల శ్రానివాసదాసు, చంద్రమౌళి, కోళ్లి వేంకటేశ్వర్‌రావు, శ్రీనివాస్, శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

గోల్కొండ కోట జగదాంబ మహాంకాళీ ఎల్లమ్మ తల్లి 4వ పూజ బోనాల జాతర సందర్భంగా పూజారి సర్వేష్ పంతులు చేతుల మీదుగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న గుడిమల్కాపూర్ ఫ్లవర్ మార్కెట్‌లో గల మహిమాన్విత నల్లపోచమ్మ తల్లి ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్షి బి.నర్సింగ్ రావు,రాజు,డి.నర్సింగ్ రావు తదితరులు.

కార్వాన్,ప్రభ న్యూస్.

NAME CHANGE

I, **Shaikh Anwar Mohiyuddeen** R/o 12-2-683, VBG Garden Apt, Flat No 309, Kadambari Block, Navodaya Colony, Mehdipatnam, Hyderabad have changed my daughter's Name from **Arshia Tasneem to Shaikh Arshia Tasneem** as shown in the Birth Certificate.

PUBLIC NOTICE

Our client, intends to purchase the below mentioned Schedule Property belonging to **M/s. Conic Electronics Pvt. Ltd**, having the title to the Schedule Property concerned as per the documents verified.

Any person or persons asserting any rights, titles or claim in the Schedule Property in any manner or documents thereof or objecting to such sale in favour of my clients should write to the undersigned **within 14 (Fourteen) days** from the date of issuance of the public notice with all documentary proof on which they are basing and asserting their rights with regard to the Schedule Property. The claims and objections received thereafter will not be binding on our client and thereafter our clients shall proceed to purchase the Scheduled Property as if there are no claimants/objections to the Schedule Property.

SCHEDULE PROPERTY

All that piece of land known as plot No. 12-C of Sadarmangala Industrial Area situated in Sy.No. 75 of Sadarmangala village, K.R. Puram Hobli, Bangalore South Taluk, Bangalore District containing by admeasurement 2022 sq. mtrs., and bounded as follows:

On or towards the North by	Plot No.12-D
On or towards the South by	Plot No.12-B
On or towards the East by	Road
On or towards the West by	Private Land

If at all there are any claims and objections on the said Schedule Property and to notify the same, please contact:

Trust Law, Advocates & Solicitors, No.29/11, Main Road, Mount Joy Road, Hanumantnagar, Bangalor-560 004, Karnataka, Phone No. 080-29913089 Email id: vivek.tewary@trustlaw.in Mob 9148158431, dt:18.07.2024

GREATER HYDERABAD MUNICIPAL CORPORATION
హైదరాబాద్ మహానగర పాలక సంస్థ

ఇ-ప్రొక్యూర్‌మెంట్ సంక్షిప్త టెండరు ప్రకటన

ఎన్‌బిటి నెం. 10/ఇఇ-6/సిఆర్‌టెడ్/జిహెచ్‌ఎంసి/2024-25 తేది: 16-07-2024

పని స్వభావం: బిటి, సిసి రోడ్డు మరియు ఇతర పనులు. అంచనా మొత్తం : రూ.77.00 లక్షలు. బిడ్డు స్వీకరించుటకు ప్రారంభ తేది/చివరి తేదీ & సమయం: డౌన్‌లోడ్ ప్రారంభ తేది: 19-07-2024న మ॥12.00 గం.లకు. బిడ్డు స్వీకరించుటకు చివరి తేదీ : 22-07-2024న మ॥12.00గం.లకు. అధికారి పేరు, చిరునామా, సెల్ నెం.: ఇఇ, డిఐవి-6, సిఆర్‌టెడ్, జిహెచ్‌ఎంసి, హైదరాబాద్, ఫోన్ : 9154960551. తదుపరి వివరాలను ఇ-ప్రొక్యూర్‌మెంట్ www.tender.eprocurement.gov.in వద్ద చూడవచ్చును. గమనిక: 1% ఇఎండి టెండరు ప్రకటన తేది తరువాత పొంది ఉండాలి.

సం/- కార్యనిర్వాహక ఇంజినీర్, సర్కిల్ నెం.6, వార్డ్‌నార్ జోన్, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్

Ro No. 1889-PP/CL/Advt/1/2024-25, Dt. 18.07.2024

తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రిగా రెవంత్ రెడ్డి పగ్గాలు చేపట్టి ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీ రైతురుణ మాఫి పథకం మొదటి విడతగా 1లక్ష రూపాయలు చోప్పున నిధులు విడుదల చేసి విజయవంతంగా అమలు పరిచిన సందర్భంగా కార్వాన్ డివిజన్ రింగ్ రోడ్ నేతాజీ నగర్ ప్రాంతంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మంత్రి రెవంత్ రెడ్డి చిత్రపటానికి రైతు చేతుల మీదుగా పాలాభిషేకం జరిపిస్తున్న తెలంగాణ ప్రదేష్ కాంగ్రెస్ పార్టీ కార్వాన్ నియోజకవర్గం ఏ బ్లాక్ అధ్యక్షుడు కూరాకుల కృష్ణ గ్రేటర్ హైద్రాబాద్ కాంగ్రెస్ కమిటి ప్ర.కార్యదర్షి ముంగి రఘుపాల్ రెడ్డి, కార్యదర్షి అబ్దుల్ హమీద్, బి బ్లాక్ మహిళ అధ్యక్షురాలు షకీలా, హబీబ్, శ్రీకాంత్ తదితరులు.

ప్రభన్యూస్, కార్వాన్.

76వ వార్షిక బోనాల ఉత్సవాల సందర్భంగ ఈ నెల 29న సోమ వారం సాయం త్రం 4 గంటలకు ఏనుగు అంబారి పై జరగనున్న శ్రీ అక్కన్న మాదన్న మహంకాళి ఘటం ఊరేగింపుకు ముఖ్య అతిధిగా పాల్గొనాలంటూ నగర పోలీస్ కమీష్‌నర్ కొత్తకోట . శ్రీనివాస్ రెడ్డికి ఆలయ కమిటి సలహాదారులు రాజరత్నం , కార్యదర్శి దత్తాత్రేయలు ఆహ్వాన పత్రికను అందజసినట్టు తెలిపారు.

ప్రభన్యూస్, యాకుత్‌పురా.

గోల్కొండ కోట జగదాంబ మహాంకాళీ ఎల్లమ్మ తల్లి బోనాల 4వ పూజ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి,అమ్మవారి చీరను పోతురాజు రాజు దంపతులకు అందజేస్తున్న ఉత్సవ కమిటీ చైర్మన్ కాంతా అరవింద్ మహేష్ కుమార్, పాలక సభ్యులు జగదీష్ యాదవ్, కార్తీక్ గిరీష్,హేమలత, సునంద, శారధ, గోపిరెడ్డి నర్సిహ్మారెడ్డి, చైతన్య, ఈశ్వర్ తదితరులు

ప్రభ న్యూస్, కార్వాన్.

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

నమోదిత కార్యాలయం : 501, సల్‌కాన్ అరుం, జసోలా జిల్లా సెంటర్, కొత్తఢిల్లీ - 110025

సిఐఎన్ : యు65900డిఎల్2020పిఎల్‌సి366027

వేలం ప్రకటన

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క దిగువ తెల్పిన రుణగ్రహీతలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంక్ వారి నుండి వారిచే పొందిన బంగారంపై రుణం/లు బ్యాంకు వారిచే జారీచేయబడిన వ్యక్తిగత నోటీసులతో సహా వివిధ డిమాండ్లు మరియు నోటీసులు ఇచ్చినప్పటికీ వారిచే సర్దుబాటు చేయబడలేదు. రుణగ్రహీతలందరికీ ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంకు వారితో సెక్యూరిటీగా ఉంచిన బంగారు ఆభరణాలు వేలం వేయుటకు నిర్ణయించబడినది మరియు రుణాలు పొందిన శాఖ ఆవరణలలో తదనుగుణంగా 29.07.2024న మ॥03.00గం॥లకు వేలం తేదీగా నిర్ణయించబడినది. రుణగ్రహీతలతో సహా అందరు ఖాతాదారులు మరియు యావన్మంది ప్రజలు వేలం యొక్క నియమనిబంధనల ప్రకారం ఈ వేలంలో పాల్గొనగలరు.

శాఖ	ఖాతా నెం.	ఖాతాదారుని పేరు	తండ్రి/ భర్త లేదా భార్య పేరు	చిరునామా	ఖాతా తెరచిన తేది	చెల్లించవలసిన మొత్తం
జూబ్లీహిల్స్	103942510949	తలారి నాగరాజు	తండ్రి ఎం.యాదగిరి	ఇంటి నెం.1 57 23 1, ప్రభుత్వ పాఠశాల ఎదుట, మియాపూర్, హైదరాబాద్-500049	02/04/2024	160,253.4
జూబ్లీహిల్స్	103942510655	సాయినాథ్ రెడ్డి	కేరాథ్ చింత రామకృష్ణారెడ్డి	ప్లాట్ నెం.250, జెపిఎన్ నగర్, కెవి రంగారెడ్డి, మియాపూర్, హైదరాబాద్ 500049	05/03/2024	73,870.6
జూబ్లీహిల్స్	103942510561	అరుల్ దాస్	తండ్రి హరి బెనెడిక్ట్	3 6 350 చంద్రనగర్, బషీర్‌బాగ్, హిమాయత్ నగర్, హైదరాబాద్ -500029	21/02/2024	92,218.0
జూబ్లీహిల్స్	103942510794	సందీప్ కౌకుంట్ల	తండ్రి కౌకుంట్ల	జిఎఫ్ 25 బి22 బిసి ఎస్‌సి ఎస్‌టి కాలనీ స్టైట్3, బోరబండ, రంగారెడ్డి, హైదరాబాద్, తెలంగాణ-500018	19/03/2024	209,607.5
జూబ్లీహిల్స్	103942510674	మిడ్దె పద్మశ్రీ భర్త మిడ్దె సాంబశివరావు	తండ్రి గలి ఎమినేని	8 4 369 504 ఎర్రగడ్డ, న్యూ శాస్త్రీనగర్, రంగారెడ్డి, హైదరాబాద్ 500018	07/03/2024	1,698,576.7
జూబ్లీహిల్స్	103942510680	మిడ్దె పద్మశ్రీ భర్త మిడ్దె సాంబశివరావు	తండ్రి గలి ఎమినేని	8 4 369 504 ఎర్రగడ్డ, న్యూ శాస్త్రీనగర్, రంగారెడ్డి, హైదరాబాద్ 500018	07/03/2024	2,046,230.6

వేలం తేది : 29.07.2024న మ॥3.00గం॥లకు

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం నుండి ఏదేని ఖాతాను తొలగించుట లేదా రద్దు చేయుటకు బ్యాంకు వారు హక్కు కలిగి ఉన్నారు.

సం/- అధీకృత అధికారి, శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్